జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 23-2-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 600 పేజీలు: 4 వెల : రూ.7

## బాలిగాం అండర్ పాసేజ్ వద్ద ..


* లారీని కారు ఢీకొని ఇద్దరి మృతి * మరో ఇద్దరికి తీవ్ర గాయాలు * మృతులు కటక్ వాసులు

# ఘోర రోడ్డు ప్రమాదం









**మందస, ఫిబ్రవరి 22(వార్త):** బాలిగాం బ్రిడ్జి సమీపంలో ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ ఘోర సంఘటన బాలిగాం సమీపంలో గల జాతీయ రహ దారిలో ఉన్న అండర్ పాసేజ్ వద్ద చోటు చేసుకుంది. మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. టాటా హారియర్ కారు ఇచ్ఛాపురం నుంచి పలాస వైపు వెళ్తోంది. కాగా, రెండో వరుస రహదారిలో ఓ లారీ ఇచ్ఛాపురం నుంచి ఒడిశా వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. లారీ సక్రమమైన మార్గంలోనే వెళ్తుండగా.. కారు వేగంగా డివైడర్‌ను దాటి లారీని బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే షేక్ ఖాదర్ మరణించారు. మరో వ్యక్తి పీయూష్‌కుమార్‌కు తీవ్ర గాయాలు కావడంతో శ్రీకాకుళం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మరణించారు. అదే కారులో ప్రయాణిస్తున్న మరో ఇద్దరు వ్యక్తులు సోంప్రకాశ్, సంతోష్‌కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వీరిద్దరూ చికిత్స పొందుతున్నారు. మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ కేసు నమో దు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు ఎర్రన్నాయుడు జయంతి

ఘనంగా నిర్వహణకు ఏర్పాట్లు



**మందస, ఫిబ్రవరి 22(వార్త):** కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు 70వ జయంతి ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ మందస మండల శాఖ నాయకులు చెప్పారు. శ్రీకాకుళం జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన సిక్కోలు సూర్యుడు, ఉద్దాన ప్రజల దాహార్తిని తీర్చిన అపర భగీరథుడు స్వర్గీయ కింజ రాపు ఎర్రన్నాయుడు 70వ జయంతి వేడుకలు ఈనెల మందస తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జరుగుతాయన్నారు. ఆ మహనీయునికి ఘనంగా నివాళు లర్పిద్దామని, తెలు గుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తప్పక హాజరు కావాలని వారు కోరారు.

# సరిహద్దులో ఆగిన గుండె

* జన్మభూమిలో మిగిలిన కన్నీరు
* జవాన్ అమృత్‌కుమార్ అమరత్వం

**నరసన్నపేట, ఫిబ్రవరి 22 (వార్త):** దేశ రక్షణ కోసం సరి హద్దుల్లో పహారా కాస్తున్న సిక్కోలు ముద్దుబిడ్డ, సీఆర్పీఎఫ్ జవాన్ దంత అమృత్‌కుమార్ (41) మరణ వార్త జిల్లా వ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది. నరసన్నపేట మండలం చిక్కలవలస గ్రామా నికి చెందిన ఆయన మణిపూర్‌లో విధులు నిర్వహిస్తుండగా గురు వారం ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. తోటి సిబ్బంది వెంటనే స్పందించి వైద్యసహాయం అందించినప్పటికీ ఆయన ప్రాణాలు నిలువలేదు. దేశ సేవలో నిమగ్నమై ఉన్న సమయం లోనే అమృత్‌కుమార్ తుదిశ్వాస విడిచాడన్న వార్త కుటుంబ సభ్యులు, గ్రామస్తులను శోకసముద్రంలో ముంచింది. ఆయన సింహాచలం, అన్నపూర్ణమ్మ దంపతులకు ఏకైక కుమారుడు. దేశ సేవలో ఉన్న భర్త ఇక లేరనే వార్త విన్న భార్య జీవితం, కుమా రుడు అర్జున్, కుమార్తె అనన్య కన్నీరుమున్నీరయ్యారు. శనివారం ఆయన పార్థివదేహాన్ని స్వగ్రామమైన చిక్కలవలసకు తరలించారు. ఆదివారం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. జవాన్‌కు ఘనంగా నివాళు లర్పించారు. సమాచారం అందుకున్న వైసీపీ నేత, జడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. సైనికుడిగా దేశానికి సేవలందించిన అమృత్‌కుమార్ త్యాగం ఎప్పటికీ మర్చిపోలేనిదని గ్రామస్తులు భావోద్వేగంతో కన్నీటి పర్యంతమయ్యారు. దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్‌కు గ్రామం మొత్తం కన్నీటి వీడ్కోలు పలికింది.







### అమరవీరునికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే

వీర జవాన్ అమృత్‌కుమార్ మృతదేహానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం ఆయన నరసన్నపేట మండలం చిక్కాలవలస గ్రామానికి చేరుకుని జవాన్ కుటుంబసభ్యులను పరామర్శించారు. మన ప్రాంతానికి చెందిన సైనికుడు ఆకస్మికంగా మరణించడం ఎంతో బాధాకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేశ రక్షణ కోసం సేవలందించిన అమృత్‌కుమార్ త్యాగం చిరస్మరణీయమన్నారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# పోలీసులకు చిక్కిన అంతర్రాష్ట్ర దొంగ

* 48 గ్రాముల బంగారం, రూ.10,500లు స్వాధీనం
* నిందితుడు తెలంగాణ వాసి

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 22 (వార్త):** ఇచ్ఛాపురం పట్టణ పరిధి అప్పన్నపేటలో గల రెండు ఇళ్లతో పాటు మరో ఆరు కేసుల్లో బంగారు ఆభరణాలు దొంగలించిన వ్యక్తిని పట్టణ ఎస్ఐ ముకుందరావు పట్టుకొని ఆదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఆది వారం సర్కిల్ కార్యాలయంలో సీఐ మీసాల చిన్నం నాయుడు విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్ల డించారు.


జనవరి 9న పట్టణ పరిధి అప్పన్నపేటలో రెండిళ్లల్లో గుర్తు తెలియని వ్యక్తులు సుమారు తులం పావు బంగారు వస్తువులతో పాటు రూ.6500లు దొంగలించారన్నారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. ఈ దర్యాప్తులో భాగంగా ఆదివారం పట్టణ ఎస్ఐ ముకుందరావుకు వచ్చిన సమాచారం మేరకు రైల్వే స్టేషన్ దగ్గరకు వెళ్లగా, అక్కడ అనుమానాస్పదంగా సంచరిస్తూ,, అంతర్రాష్ట్ర దొంగతనాలకు పాల్పడు తున్న తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లా నారా యణపేట గ్రామానికి చెందిన కొండలోల సాయి కుమార్‌ను అదుపులోకి తీసుకున్నానరన్నారు. ఆయ నను విచారించగా ఆంధ్రాతో పాటు తెలంగాణలో 28 దొంగతనాలు చేసి, పలుసార్లు జైలుకు వెళ్లినట్లు అంగీకరించారన్నారు. దీంతో ఆయనను అరెస్టు చేశా మని సీఐ తెలిపారు.



ఆయన నుంచి ఇచ్ఛాపురంతో పాటు మరో ఆరు కేసుల్లో (జిల్లాలో మెళియాపుట్టి, జేఆర్ పురం, నరసన్నపేట, ఆమదాలవలస, విజయ నగరం టౌన్) దొంగలించిన 48 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.10,500లు సీజ్ చేసినట్లు తెలి పారు.

# కొండలోగాం రోడ్డు నాణ్యతపై గిరిజనాగ్రహం

* నిర్మాణం ప్రారంభం నుంచే పాడైపోతున్న రహదారి
* తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్న పరిసర గ్రామాల ప్రజలు
* అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని ఆవేదన
* ఉన్నతాధికారుల దర్యాప్తు చేయాలని డిమాండ్



**మందస, ఫిబ్రవరి 22(వార్త):** కొండలోగాంలో ఇటీవల నిర్మించిన రహదారి అధ్వానంగా తయారవ్వ డంతో గిరిజనులు అధికారుల తీరుపై తీవ్రంగా ధ్వజమెత్తుతున్నారు. కానీ అధికారుల్లో చలనం లేదు. గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, జిల్లా కలెక్టర్ స్పందించాలని గిరిజ నులు కోరుతున్నారు. మందస మండలంలోని దేవుపురం గ్రామం నుంచి కొండలోగాం వరకు తారురోడ్డును నిర్మించా రు. ఈ నిర్మాణం జరుగుతున్నప్పుడే అక్రమాలు జరు గుతున్నాయని గిరిజన నాయకులు, ప్రజాప్రతి నిధు లు, గిరిజన శక్తి సంక్షేమ సంఘం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. క్షేత్ర స్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించిన వారంతా గిరిజన ప్రాంతాల్లో వేస్తున్న ఈ రహదారి నిర్మాణంలో నాణ్యత లోపించిందని, రహదారి పెచ్చులూడిపో తోందని, సక్రమంగా రహదారి నిర్మించాలని వారంతా డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతం కావడంతో ఎవరూ ఏమీ చేయలేరన్న ధీమాతో అధి కారులు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై రహదారి పనులను అక్రమాలకు చోటు కల్పించాలని గిరిజ నులు ఆరోపించారు. ఇదిలా ఉండగా.. రోడ్డు నిర్మాణం పూర్తయి రోజుల వ్యవధిలోనే రోడ్డు మధ్యలో మొక్కలు, గడ్డి పెరగడంపై గిరిజనులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి అవినీతి ఎక్కడా చూడలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, రహదారి నిర్మాణంపై అధికారులు దర్యాప్తు నిర్వహించారు. సోషల్ ఆడిట్ తరుపున చేసిన దర్యాప్తు తూతూ మంత్రంగా సాగిందని కొండలోగాం సర్పంచ్ సవర రోజా, ఢిల్లేశ్వరరావు ఆరోపించారు. సుమారు రూ.80లక్షలతో నిర్మించిన రహదారి ప్రస్తు తం పాడైపోతోందని వారు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, కొండలోగాంనకు నిర్మించిన రహదారిలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు నిర్వహించాలని డిమాండ్ చేశారు. తారురోడ్డును పునర్నిర్మించాలని కోరారు.

# పాపమ్మ మృతికి ఎంపీపీ నివాళులు

**సోంపేట, ఫిబ్రవరి 22(వార్త):** సోంపేటలోని సీతారాంపేట వీధికి చెందిన రేల్ల పాపమ్మ మృతిపై కంచిలి ఎంపీపీ పైల దేవదాసు రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

ఆయనతో పాటు సర్పంచ్ కొనపల సురేష్, వైసీపీ నేత ధర్మారావు పలువురు వైసీపీ, కూటమి నేతలు ఆమె చిత్ర పటం వద్ద ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. ఆమె ఆత్మకు సదా భగవంతుడు శాంతి ప్రసాదించాలని శ్రద్ధాంజలి ఘటిస్తూ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పాపమ్మ కుటుంబం తొలినుంచి రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం కావడంతో పలువురు ప్రజాప్రతినిధులు రాజకీయ నేతలు వ్యాపారులు వైద్యులు హాజరై ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదానానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.



## టాలెంట్ టెస్టులో విద్యార్థులకు ర్యాంకులు



**మెళియాపుట్టి, ఫిబ్రవరి 22(వార్త):** పోటీ ప్రపంచంలో ముందుకు సాగే క్రమంలో విద్యా బోధన తోపాటు పోటీ పరీక్షలను ఎదుర్కొనే ఆత్మస్థైర్యం వారికి ఇప్పటి నుంచే తాము అందిస్తున్నామని, ఆ క్రమంలోనే జరిగే ప్రక్రియలో భాగంగా శ్రీకాకుళంలో ఆదివారం జరిగిన ఐఐటి ఫౌండేషన్ కోర్సుల్లో చాపర గ్రామంలో ఉన్న యూనివర్సల్ కాన్వెంట్‌కి చెందిన ముగ్గురు విద్యార్థులు ఆధిక్యత సాధించారని కాన్వెంట్ కరస్పాండెంట్ కె. సి శేఖర్ తెలిపారు. శ్రీకాకుళంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో వేదం ఇంటర్నేషనల్ ఏఐ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాస్థాయిలో జరిగిన ఐఐటి ఫౌండేషన్ కోర్సులలో ఐఐటి, ఒలింపియాడ్ ఫౌండేషన్ కాంపిటేషన్లో 15 స్కూల్స్ నుంచి 541 విద్యార్థులు పాల్గొనగా తమ స్కూల్ విద్యార్థులలో గ్రేడ్ 6 నుంచి కె. నిర్విఘ్న, ఐఐటీ మ్యాథ్స్ విభాగంలో ప్రథమ స్థానాన్ని సాధించగా, పి.భానుప్రియ ఐఐటి సైన్స్ విభాగంలో ద్వితీయ స్థానాల్ని సాధించగా, గ్రేడ్ 3 ఒలింపియాడ్స్ విభాగం నుంచి కె.మోకకృష్ణారెడ్డి, తృతీయ రాంక్ సాధించారన్నారు. ముగ్గురు విద్యార్థులు మూడు ర్యాంకులు సాధించడంపై ఆయనతో పాటు ఉపాధ్యాయులు శివ, స్వాతి, కల్పన తదితరులు హర్షం వ్యక్తం చేసి, వారికి అభినందనలు తెలిపారు.

## మందసలో మొక్కలు నాటిన గో గ్రీన్



**మందస, ఫిబ్రవరి 22(వార్త):** సాయి మోహన్ రిసోర్సెస్ ఫౌండేషన్ ఆర్థిక సౌజన్యంతో గో గ్రీన్ మందస సభ్యులు మందస పట్టణంలోని మెయిన్ రోడ్ డివైడర్లో హైస్కూల్ నుండి కొత్త వీధి చివర వరకు ఇటీవల 100మొక్కలు నాటారు. ప్రతీ ఆదివారం మొక్కల సంరక్షణలో భాగంగా గో గ్రీన్ సభ్యులు డివైడర్ లో వాతావరణ సమస్యల వలన పాడైపోయిన మొక్కల స్థానంలో నూతన మొక్కలను నాటారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి గో గ్రీన్ ప్రతినిధులు సీహెచ్ లక్ష్మణమూర్తి, సురేష్ రథో, శ్రీనివాస్ పాడి మాట్లాడుతూ మెయిన్ రోడ్ లో నివసిస్తున్న వారు మొక్కల రక్షణలో భాగం కావాలని పిలుపునిచ్చారు. ఎస్ఎంఆర్ ఫౌండేషన్ 15రోజులకు రెండు ట్యాంకుల వాటర్ సప్లై చేస్తున్నప్పటికీ, మొక్కలు నీరు చాలక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొళాయిలలో నీరు వస్తున్న సమయంలో మహిళలు మొక్కలకు నీరు పోసి వాటిని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో మందస వైస్ ఎంపీపీ సీర ప్రసాదు, మద్దిలి అప్పన్న, వెల్డర్ కృష్ణారావు, మద్దిల రామారావు, డోకి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మందస, ఫిబ్రవరి 22(వార్త):** హరిపురం, ఉద్దానం ప్రాంతంలో ఈనెల 24న విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈఈ గుల్ల యజ్ఞేశ్వరరావు, జేఈ లఖినాన దినకర్ చెప్పారు. 33/11 హరిపురం సబ్ స్టేషన్ లో ఆర్డీఎస్ఎస్ విభాగంలో ఉద్దానం ఫీడర్ బైఫుర్కేషన్ వర్క్స్ లో భాగంగా ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు హరిపురంటౌన్ లోని, పెద్దవీధి, కాపు వీధి, హెచ్చి కాలనీ, బీఎంపురం, రట్టి, బేతాళపురం, బహడపల్లి, నారాయణపురం, సువర్ణపురం, మర్రిపాడు పరిసరి ప్రాంతాలకు విద్యుత్ నిలిపివేయబడుతుందన్నారు. విద్యుత్ శాఖ సిబ్బందికి వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

## కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటం



**నరసన్నపేట, ఫిబ్రవరి 22(వార్త):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తేజేశ్వరరావు, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ నాగమణి పిలుపునిచ్చారు. ఆదివారం నరసన్నపేట ఎంపీడీవో కార్యాలయం వద్ద సీఐటీయూ నరసన్నపేట మండల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగనవాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు, వీవోఏలు, ఇతర స్కీం వర్కర్లకు తక్షణమే వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. వారి సేవలను గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు ఇవ్వాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని నేతలు పిలుపునిచ్చారు. సమావేశంలో పలువురు కార్మికులు పాల్గొని తమ సమస్యలను వెల్లడించారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో స్వర్ణభారతి ప్రతిభ

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 22 (వార్త):** ఇటీవల విడుదలైన డిగ్రీ ఐదో సెమిస్టర్ ఫలితాల్లో స్వర్ణభారతి విద్యార్థులు సత్తా చాటారు. బనిశెట్టి ప్రియదర్శిని - 9.1 ( బి కామ్ కంప్యూటర్ సైన్సు), దుర్గాశి.ఐశ్వర్య - 8.9 నిమ్మాన.పూజ - 8.5 , జాహ్నవి దేవి - 8.3 విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు అందరిని స్వర్ణ భారతి విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్ రెడ్డి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ చాట్ల రాము రెడ్డి, కోఆర్డినేటర్ చాట్ల మహేశ్వరి రెడ్డి, ప్రిన్సిపాల్స్ సందీప్ , జయప్రకాష్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.



# మద్యం అక్రమ అమ్మకాలు అరికట్టండి

**-ఉపాధి హామీ పథకంలో అవకతవకల**

**-పశువులకు మందులు అందుబాటులో ఉంచరా?**

**-మండల సమావేశంలో సభ్యుల ఆగ్రహం**



**మందస, ఫిబ్రవరి 22(వార్త):** మందస మండలంలోని పలు సమస్యలపై సభ్యులు ధ్వజమెత్తారు. ఎంపీపీ డొక్కరి దానయ్య అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ బెల్ట్ షాపుల పేరుతో జనవాసాల మధ్య గ్రామాల్లో విచ్చలవిడిగా జరుగుతున్న మద్యం అమ్మకాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మద్యం దుకాణాల్లో సిండికేట్లు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తూ ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయాలు జరుపుతున్నారని ఆరోపించారు. సమావేశానికి ఎక్సైజ్ అధికారులు ఎవరూ హాజరు కాకపోవడంతో సభ్యులు అసహనం వ్యక్తపరిచారు. అనంతరం పలువురు సభ్యులు మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పైపులు లీకేజీ సమస్య పరిష్కరించాలన్నారు. సచివాలయాల్లో వెటర్నరీ మందులు అందుబాటులో లేవని పలువురు సభ దృష్టికి తీసుకువచ్చారు. మందస మేజర్ పంచాయతీలో ఉపాధి హామీ పనులకు సంబంధించి బినామీ మస్టర్లు నిర్వహిస్తున్నట్లు, కూలీల దగ్గర వసూళ్లకు పాల్పడుతున్నట్లు, ప్రతీ జాబ్ కార్డులకై కలెక్షన్లు చేస్తున్నట్లు ఆరోపించారు. దీనిపై ఎంపీడీవో వై.వెంకటరమణ మాట్లాడుతూ ఎక్కడైనా ఇలాంటి సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని దర్యాప్తు చేస్తామన్నారు. హౌసింగ్ స్కీమ్‌కు సంబంధించి బిల్లులు కొత్తవి ఏవైనా మంజూరయ్యాయా అని పలువురు ప్రశ్నించారు. రాంపురం పంచాయతీలో వీధి దీపాలు నిరంతరం వెలుగుతున్నాయని, సమస్యను గత సమావేశంలో తెలియజేసినప్పటికీ పరిష్కారం కాలేదని సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సవర చంద్రమ్మ, వైస్ ఎంపీపీలు సీర ప్రసాద్, కొర్నాన ఆదినారాయణ, ఎంపీడీవో వై.వెంకటరమణ, డిప్యూటీ తహసీల్దార్ కింతలి రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో ఎ.తిరుమలకుమార్, పరిపాలనాధికారి బి.ఋషేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పదేళ్లుగా గుర్రపుడెక్కతోనే..!

**-చిన కరగాంలో నిండిన చెరువు**

**- పట్టించుకోని అధికారులు**

**- స్థానికుల ఆవేదన**



**నరసన్నపేట, ఫిబ్రవరి 22(వార్త):** కరగాం పంచాయతీలోని చిన్న కరగాంలో ఉన్న చెరువు గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురై గుర్రపు డెక్కతో పూర్తిగా కప్పుకుపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు ఈ చెరువు నీటితో రైతులు పంటలు సాగు చేసుకునేవారని తెలిపారు. గత కొన్నేళ్లుగా చెరువులోకి సరైన నీటి ప్రవాహం లేకపోవడంతో పాటు, ఉన్న నీటిలో గుర్రపు డెక్క విస్తరించడంతో పరిస్థితి దారుణంగా మారిందని పేర్కొన్నారు. చెరువు శుద్ధి చేయకపోవడంతో సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చెరువును పరిశుభ్రం చేసి, నీటి నిల్వలు పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. చెరువు పునరుద్ధరణ జరిగితే రైతులకు మేలు కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## బీసీ గర్జనకి తరలిన నాయకులు



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 22 (వార్త):** భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా మంగళగిరి లోని నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో పూలే.. అంబేద్కర్ మండల్ కర్పూరి ప్రాంగణంలో జరుగుతున్న బీసీ మహా సింహగర్జనకు ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి భారతచైతన్య యువజన పార్టీ ఇచ్ఛాపురం నియోజకవర్గం కన్వీనర్ బడ్డి మురళి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. వందలాదిగా ప్రజలు కదిలి స్వచ్ఛందంగా ఈ మహా సింహ గర్జనకు తమ తమ సొంత వాహనాలలో రైలు బస్ లలో స్వాతహాగ తమ తమ ఖర్చులు పెట్టుకొని కార్ ర్యాలీలతో వెళ్లడం గమనార్హం. ఈ రాష్ట్రంలో ఈ కూటమి ప్రభుత్వంలో ప్రజా పాలనా జరగడం లేదని దృత రాష్ట్ర పాలన కొనసాగుతోందని బడ్డి మురళి దయ్యబట్టారు. మురళి మాట్లాడుతూ మానవ హక్కుల ఉల్లంగనజరుగుతుందని దీనికి ఉదాహరణ ఈ మధ్య ఈ రాష్ట్రంలో జరుగుతున్నా దాడులే నిదర్శనం అని తెలియజేసారు. ఈ కూటమి ప్రభుత్వానికి నమ్మి ప్రజలు ఓట్లేస్తే నమ్ముకున్నోళ్లను నట్టేట ముంచేశారని ఏద్దేవా చేసారు. పార్టీ ఆధ్వర్యంలో మా నాయకుని అడుగుజాడల్లో ధర్మ యుద్ధం చేస్తున్నాం అని తెలియజేసారు. ఈ రాష్ట్రంలో సుమారు 82% శాతం మంది బీసీలు బడుగు, బలహీనులు, దళిత, మైనార్టీలు అత్యధికముగా ఉండగా నేటికీ ఈ రాష్ట్రం ఏర్పడి 70 సంవత్సరాలు గడచినా బీసీల నుంచి ఒక్క ముఖ్య మంత్రి కూడా లేకపోవడం ఈ రాష్ట్రంలో వారి పరిస్థితికి నిదర్శనం అన్నారు.

## చెరువులో పూడికలను తొలగించండి

**- శివరామపాత్రుని కోనేరు పునరుద్ధరణకు గ్రామస్తుల విజ్ఞప్తి**



**సారవకోట, ఫిబ్రవరి 22(వార్త):** సారవకోట గ్రామంలో ఉన్న శివరామ పాత్రుని కోనేరు పూడికలతో పూర్తిగా నిండిపోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోనేరు గట్టుపై నాలుగు దేవాలయాలు ఉండటంతో భక్తులు ముందుగా కోనేరులో స్నానం చేసి అనంతరం ఆలయాలను దర్శించుకునే సంప్రదాయం కొనసాగుతోంది. అయితే ప్రస్తుతం కోనేరు పూడికలతో నిండిపోవడంతో నీటిని వినియోగించుకునే పరిస్థితి లేకుండా పోయిందని తెలిపారు. నీటి నిల్వలు తగ్గిపోవడంతో పాటు పరిశుభ్రత లోపించడం వల్ల భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తక్షణమే చొరవ తీసుకొని పూడికలను తొలగించి కోనేరును పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. కోనేరు శుభ్రపరిస్తే భక్తులకు సౌకర్యంగా ఉండటంతో పాటు గ్రామానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

## ఎస్ఐగా అమీర్ఆలీ బాధ్యతల స్వీకరణ



**మెళియాపుట్టి, ఫిబ్రవరి 22(వార్త):** మెళియాపుట్టి మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా అమీర్ ఆలీ ఆదివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా శ్రీకాకుళంలోని వీఆర్ లో విధులు నిర్వహిస్తున్న అమీర్ ఆలీ మెళియాపుట్టి మండలానికి బదిలీ కాగా మెళియాపుట్టిలో ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న పీ రమేష్ బాబు బదిలీ అయింది. ఈ నేపథ్యంలో నూతన ఎస్సై కు స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు.

# వాసుదేవుని దర్శించుకున్న వెంకన్నచౌదరి





**మందస, ఫిబ్రవరి 22(వార్త):** తెలుగుదేశం పార్టీ పలాస నియోజకవర్గం సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్నచౌదరి(వీసీ), తెలుగుదేశం పార్టీ నాయకులు మందస పట్టణంలోని శ్రీవాసుదేవ పెరుమాళ్ ను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు వెంకన్నచౌదరిని ఆహ్వానించి, ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు గోపినంబాళ్ల దాసుకూర్మాచార్యులు స్వామి వారి తీర్థ, ప్రసాదాలను అందించారు. అనంతరం వెంకన్నచౌదరి పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆలయం ఆవరణలో ఫోటోలు దిగారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బావన దుర్యోధన, పార్టీ నాయకులు రట్టి లింగరాజు, తమిరియా భాస్కరరావు, లబ్బ రుద్రయ్య, సాలిన మాధవరావు, బమ్మిడి కర్రయ్య, దాసరి తాతారావు, మాజీ సర్పంచ్ దుంకురు తిరుపతిరావు, బద్ద నాగరాజు, రాజాన మహేశ్, ముంజేటి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## స్టేడియం నిర్మాణ స్థల పరిశీలన

పలాస నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త వెంకన్న చౌదరి మందస మండలంలోని హరిపురంలో పర్యటించారు. హరిపురం ప్రధాన రహదారి డివైడర్ నిర్మాణం కోసం స్థానిక నాయకులుతో కలిసి ఆయా ప్రాంతాలను పరిశీలించారు. స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. నాయకులు, కార్యకర్తలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## తాగునీటి సమస్యను పరిష్కరించండి

- పద్మాపురంలో

### 50 కుటుంబాలకు తీవ్ర ఇబ్బందులు



**సారవకోట, ఫిబ్రవరి 22(వార్త):** సారవకోట మండలం పద్మాపురం గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ఒక కాలనీలో నివసిస్తున్న సుమారు 50 కుటుంబాలు తాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నాయి. గ్రామంలో ఉన్న మంచి నీటి పథకం నుంచి సరైన పరిమాణంలో నీరు సరఫరా కావడం లేదని తెలిపారు. అదనంగా బోర్లు, బావులు లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిళలు దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. సంబంధిత శాఖాధికారులు తక్షణమే గ్రామాన్ని పరిశీలించి తాగునీటి సరఫరా మెరుగుపరచాలని, అవసరమైతే కొత్త బోర్లు తవ్వించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఘనంగా సీదిరి జన్మదిన వేడుకలు

-మందస వాసుదేవుని సన్నిధిలో

### కేక్ కట్ చేసిన వైకాపా నాయకులు



**మందస, ఫిబ్రవరి 22(వార్త):** మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు జన్మదిన వేడుకలు మందసలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, హ్యాపీ బర్త్‌డే రాజన్న అంటూ కేరింతలు కొట్టారు. ముందుగా శ్రీవాసు దేవ పెరుమాళ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డాక్టర్ సీదిరి అప్పలరాజు, శ్రీదేవి దంపతుల పేరిట అభిషేకం, పూజలు చేశారు. అనంతరం ఆలయం ఆవరణలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పలాస నియోజకవర్గానికి అభివృద్ధి ప్రదాతగా..




పలు అభివృద్ధి కార్యక్రమాలను డాక్టర్ అప్పలరాజు పూర్తి చేశారన్నారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు ప్రత్యక్షంగా చూడ గలుగుతున్నామన్నారు. రాజకీయాల్లో అడుగిడిన కొత్తలోనే ఎంఎల్దీగా మంచి గుర్తింపు తెచ్చుకుంటున్న సమయంలో మంత్రి పదవి వరించదన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో డాక్టర్ సీదరి అప్పలరాజు ఐకానిక్ గా మారారన్నారు. రానున్న రోజులు వైకాపావేనని, మళ్లీ రాష్ట్ర రాజకీయాల్లో ఓ సంచ లనంగా అప్పలరాజు మారుతారన్నారు. ప్రభుత్వంలో మంచి శాఖామంత్రిగా మరిన్ని సేవలు అందిస్తారన్నారు. శ్రీవాసుదేవుడు అప్పలరాజుకు ఆరోగ్యంతో పాటు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. కార్యక్రమంలో మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, జడ్పీటీసీ సవర చంద్రమ్మ, వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, జిల్లా కార్యదర్శి అగ్గున్న సూర్యారావు, పార్టీ మండల అధ్యక్షుడు దల్లి జానకిరావురెడ్డి, సిందిరి జగన్, సవర ఢిల్లేశ్వరి, పులారి పీతాంబరం, గుసిరి వెంకటరావు, రాపాక శేషగిరి, చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, కర్రి గోపాలకృష్ణ బాడ జగన్నాయకులు, దున్న హరికృష్ణ, గున్న రమణ,చింతాడ గణపతి, సేనాపతి దివ్య, కంచి బెహరా, సాహుకారి మోహనరావు, యర్నాగుల శ్రీనివాసరావు, సుగ్గు కోటి తదితరులు పాల్గొన్నారు.

## బూరగాం శివాలయానికి సిమెంట్ రహదారి



**కంచిలి, ఫిబ్రవరి 22(వార్త):** బూరగాం పంచాయతీలోని శ్రీ బాలా లింగేశ్వర స్వామి ఆలయం వరకు సుమారు కిలోమీటర్ సిమెంట్ రహదారి నిర్మాణానికి మండల టిడిపి అధ్యక్షుడు మాదిన రామారావు పలువురు నేతలతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఎంతోకాలంగా ఆ గ్రామస్తులు ఎదురుచూస్తున్న రహదారి నిర్మాణానికి ఉపాధి హామీ పథకం ద్వారా 15 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ రోడ్డు నిర్మాణానికి కృషి చేయడం పట్ల బూ రగాం గ్రామస్తులు కూటం నేతలకు అభినందించారు. ప్రఖ్యాతగాంచిన శ్రీ బాలా లింగేశ్వర స్వామి ఆలయానికి ప్రతి యేట కార్తీకమాసం తో పాటు ఇతర కాలాల్లోనూ భక్తులు రద్దీ అధికంగానే ఉంటుంది. అటువంటి మార్గాన్ని పక్కా రోడ్డుగా మార్చాలన్న బూరగాం గ్రామస్తులు కల ఎట్టకేలకు నెరవేరింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి అప్పారావు, బంగారు కురయ్య వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

## సెమిస్టర్ ఫలితాల్లో శాతవాహన ఘన విజయం







**మందస, ఫిబ్రవరి 22(వార్త):** డిగ్రీ తృతీయ సంవత్సరం ఫిఫ్త్ సెమిస్టర్ ఫలితాలు ఇటీవల విడుదలయ్యాయి. హరిపురంలోని శాతవాహన డిగ్రీ కళాశాల విద్యార్థులు ఈ ఫలితాలలో విశేష ప్రతిభ కనబరిచి కళాశాలకు గౌరవం తీసుకువచ్చారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత్వం ఫలితంగా ఈ సెమిస్టర్‌లో అత్యుత్తమ ఫలితాలు నమోదు కావడం గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా బిఎస్‌సి కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన స్వప్నగౌడ్ 8.7సీజీపీఏ సాధించి కాలేజీ స్థాయిలో ప్రథమ స్థానం పొందారు. ఆమె నిరంతర శ్రమ, పట్టుదల, లక్ష్యసాధన ఈ విజయానికి కారణమని అధ్యాపకులు అభినందించారు. పొందర ఉషారాణి, బి.కాం కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగానికి చెందిన విద్యార్థిని 8.54సీజీపీఏ సాధించి ద్వితీయ స్థానం పొందారు. విద్యా రంగంలో ప్రతిభ కనబరిచిన ఆమెకు కళాశాల యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలియజేసింది. బి.ఎస్‌సి కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన తెంబూరు హేమలత 8.50 పైగా సీజీపీఏ సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. ఆమె సాధించిన విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని అధ్యాపకులు తెలిపారు. మొత్తం 30 మంది విద్యార్థులు ఫిఫ్త్ సెమిస్టర్‌లో 8.0 పాయింట్స్ పైగా సీజీపీఏ సాధించడం కళాశాలకు మరింత గర్వకారణమైంది. ఈ ఫలితాలు కళాశాల విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తున్నాయని యాజమాన్యం పేర్కొంది. ఈ అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో కృషి చేసిన విద్యార్థులందరికీ వారికి మార్గదర్శకత్వం వహించిన అధ్యాపక బృందానికి కళాశాల యాజమాన్యం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసింది. విద్యార్థుల శ్రమ, తల్లిదండ్రుల సహకారం, అధ్యాపకుల సమర్పణ భావం కలిసి ఈ విజయానికి కారణమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాగే మరింత ఉన్నత విజయాలు సాధించి కళాశాల ఖ్యాతిని రాష్ట్ర స్థాయికి చేర్చాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## గిరిజనుల ఆశలు చిగురించేనా?

- మంచు భయంతో జీడీ రైతుల ఎదురుచూపులు



**సారవకోట, ఫిబ్రవరి 22(వార్త):** సారవకోట మండలంలోని గిరిజన గ్రామాల ప్రజలు ఈ ఏడాదైనా తమ ఆశలు నెరవేరుతాయా అని ఎదురుచూస్తున్నారు. మండలంలోని ఆన్నుపురం, రైవాడ, పద్మాపురం, సవరబొంతు, సవర మాలువ, బొంగాడిపేట, సోమయ్యపేట తదితర కొండ ప్రాంత గ్రామాల్లో గిరిజనులు ప్రధానంగా జీడీ పంటపై ఆధారపడి జీవిస్తున్నారు. గత ఏడాది తీవ్రమైన మంచు కారణంగా జీడీ పంట తీవ్రంగా దెబ్బతింది. దిగుబడి తగ్గిపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ఏడాది జీడీ చెట్లకు పూత బాగా రావడంతో గిరిజన రైతుల్లో ఆశలు మళ్లీ చిగురించాయి. అయితే మళ్లీ మంచు పడకపోతేనే మంచి దిగుబడి వస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంట సాఫీగా పండితే తమ జీవనోపాధి మెరుగుపడుతుందని గిరిజనులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పంట రక్షణ చర్యలు తీసుకోవాలని, అవసరమైన సాంకేతిక సూచనలు అందించాలని కోరుతున్నారు.

## దండాసి అభివృద్ధి సంక్షేమ సంఘం ఎన్నిక



**కంచిలి, ఫిబ్రవరి 22(వార్త):** కంచిలిలో ఆదివారం నిర్వహించిన శ్రీకాకుళం జిల్లా దండాసి అభివృద్ధి సేవా సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. షెడ్యూల్డ్ కులాలకు చెందిన దండాసి సంక్షేమ సంఘం నూతన అధ్యక్షునిగా సవ రసి సంతోష్ ప్రధాన కార్యదర్శిగా జారు బాలకృష్ణ సంయుక్త కార్యదర్శిగా కొండా ధర్మారావు కోశాధికారిగా కుంబిసి మిట్టు యువజన విభాగం అధ్యక్షునిగా సామంత్ దుర్యోధన జిల్లా లేగల్సన్ అధ్యక్షునిగా బల్ల హరికృష్ణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సభ్యులు అభినందించారు.

## ఈదుపురంలో బాధితునికి ఆర్థిక సాయం

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 22 (వార్త):** ఈదుపురం గ్రామానికి చెందిన దీనబంధు బెహరా బండి మీద నుంచి పడిపోవడంతో కాలు ఎముకలు విరిగిపోయాయి. ప్రస్తుతం ఆయన బరంపూర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలిసిన ఈదుపురం ఒడియా చర్చి సభ్యులు కలిసి బాధితునికి రూ.10,500 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో హంగర్ బెహరా, యంగిచ్, జీవని, భిమ్మో, చర్చి సభ్యులు, యువకులు , మహిళలు పాల్గొన్నారు.



## కరెంటు పోతే అంతే సంగతులు..!

-నరసన్నపేట హెడ్ పోస్టాఫీస్‌లో

పనిచేయని జనరేటర్

-సేవలకు కష్టాలు

-ఖాతాదారుల ఆందోళన



**నరసన్నపేట, ఫిబ్రవరి 22(వార్త):** నరసన్నపేట హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో విద్యుత్ సరఫరా నిలిచిన సమయంలో సేవలు నిలిచిపోతుండటంతో ఖాతాదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్యాలయానికి నిరంతర సేవలందించేందుకు ఏర్పాటు చేసిన జనరేటర్ ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. జనరేటర్‌ను బహిరంగ ప్రదేశంలో ఉంచడంతో ఎండకు ఎండి, వానకు తడిసి పూర్తిగా పాడైపోయిందని సమాచారం. దీంతో విద్యుత్ లేని సమయంలో సేవలు నిలిచిపోతున్నాయి. విద్యుత్ సరఫరా పునరుద్ధరించేవరకు లావాదేవీలు నిర్వహించడం కష్టమని సిబ్బంది చెబుతున్నారు. పోస్ట్ ఆఫీస్‌పై ఆధారపడే పెన్షన్ దారులు, చిన్న వ్యాపారులు, సాధారణ ఖాతాదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించి జనరేటర్ మరమ్మతులు చేయాలని లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఖాతాదారులు అధికారులను కోరుతున్నారు.

## అగ్నికుల క్షత్రియ సేవా సంఘం నూతన కార్యవర్గం



**సోంపేట, ఫిబ్రవరి 22(వార్త):** సోంపేటలోని శ్రీ కంచి కామాక్షి అగ్నికుల క్షత్రియ సేవా సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ప్రశాంతంగా ఏకగ్రీవంగా ఆదివారం నిర్వహించారు. సంఘ పెద్దల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల కార్యక్రమంలో నూతన అధ్యక్షునిగా జుత్తు సోమేశ్వరరావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా తెప్పల తేజేశ్వరరావు దున్న జోగారావులు ఎన్నికయ్యారు. కోశాధికారిగా జుత్తు గిరిబాబు కార్యదర్శిగా వలిమెల శ్రీనివాసరావు సంయుక్త కార్యదర్సులుగా కేత చిరంజీవులు జుట్టు కృష్ణారావులు ఎన్నికయ్యారు. ఎన్నికలు సంఘ గౌరవాధ్యక్షుడు దున్నప్రసాద్ దున్న చిన్నారావుల ఆధ్వర్యంలో జరిగాయి. నూతన కార్యవర్గ ప్రతినిధులను సంఘ సభ్యులు అభినందించారు. సంఘం యొక్క సంక్షేమానికి అభివృద్ధికి నిరంతరం కృషిచేసి ఉన్నత స్థాయికి తీసుకురావాలని కోరారు.

## అవలింగ జేపీటీ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సభ



**సారవకోట, ఫిబ్రవరి 22(వార్త):** అవలింగ జేపీటీ పాఠశాలలో విద్యా సంవత్సరాంతం సందర్భంగా వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చక్కనైన ప్రదర్శనలతో, అదరగొట్టే స్టెప్పులతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. బుడితి గ్రామానికి చెందిన వాస్తవ్యులు నిక్కు రాజు మాస్టారు ప్రతిభ కనబర్చిన చిన్నారులకు బహుమతుల కోసం రూ.5,000లను అందించారు. ఆయన సేవాభావాన్ని ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,



## నరసన్నపేటలో సామూహిక ఉపనయనాలు

-కళింగ వైశ్య సంఘం ఆధ్వర్యంలో

### 98 మందికి యజ్ఞోపవీత ధారణ

**నరసన్నపేట, ఫిబ్రవరి 22(వార్త):** నరసన్నపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం శివమతస్తుల సామూహిక ఉపనయన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కళింగ వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 98 మందికి యజ్ఞోపవీత ధారణ జరిగింది. ప్రముఖ వేద పండితులు భాష్యం శ్రీనివాసాచార్యులు కార్యక్రమాన్ని పర్యవేక్షించి వేద మంత్రోచ్ఛారణల మధ్య ఉపనయన క్రతువులను నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం మంత్రోచ్ఛారణలతో మార్మోగింది. కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై పాల్గొన్నారు. కళింగ వైశ్య సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ యువతలో సనాతన సంప్రదాయాల పరిరక్షణకు ఈ తరహా సామూహిక కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగిందని తెలిపారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

* ఘనంగా రెడ్డిక సంఘం వందేళ్ల పండుగ * వేమన విగ్రహం ప్రతిష్ట, స్థూపం ఆవిష్కరణ * వందేళ్ల వేడుకలో వేలాది రెడ్డిక జాతి కుటుంబాల కూడిక * ఉత్సాహంగా శతవంసతాల పండగ * ప్రతి ఒక్కరూ తమ పిల్లలను బాగా చదివించండి * రాజకీయంగా, సామాజికంగా ఎదగాలి * సంఘం పెద్దలు వెల్లడి





# రెడ్డిక అంటే..




# కులం కాదు.. గుణం!


ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 22 (వార్త): శ్రీకాకుళం,పూరి, గంజాం రెడ్డిక మహాజన పురోభివృద్ధి సంఘం రిజిస్ట్రేషన్ చేసి నూరు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని కొత్త కొజ్జిరియా గ్రామం వద్ద రెడ్డిక భవనం వద్ద రెడ్డికల ఐక్యత స్థూపం, యోగి వేమన విగ్రహం ఆవిష్కరణ ఘనంగా జరిగింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పూరి, గంజాం, గజపతి జిల్లాల నుండి వేలాది మంది రెడ్డిక సామాజిక వర్గ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రెడ్డిక సామాజిక వర్గం పెద్దలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ సామాజిక వర్గానికి పూర్వీకులు చేసిన సేవలు స్మరించుకుని వారు చూపిన మార్గంలో ముందుకుసాగుదామన్నారు. సామాజిక వర్గంలోని వెనుకబడిన కుటుంబాలకు తోడ్పాటు అందిస్తూ ఒకరికి ఒకరు తోడుగా నిలబడుదామన్నారు. రెడ్డిక కుటుంబీకులంతా తమ పిల్లలను చదివించాలన్నారు. జాతి యావత్తు ఐక్యంగా మరో వందేళ్లు వర్ధిల్లాలని హితవు పలికారు. ఈ నూరేళ్ల ప్రయాణంలో జాతి పురోగతికి సేవలు అందించిన పెద్దలను వారి సేవలను గుర్తుచేసుకుని భవిష్యత్తు తరాలు సంఘం అభివృద్ధికి ఐక్యతగా పనిచేయాలని పెద్దలు యువతరానికి దిశానిర్దేశం చేశారు. వేమన కేవలం కవి మాత్రమే కాదు.. ఆయన ఒక సామాజిక సంస్కర్త, తత్వవేత్త, ప్రజల గురువు అని కొనియాడారు. 'చదువు లేని వాడు చెరువు లేని ఊరు' అని చెప్పిన వేమన విద్య విలువలను శతాబ్దాల ముందే మనకు బోధించారన్నారు. కుల మత భేదములు విడిచి, మనుషులంతా ఒక్కటే అన్న ఆయన మాటలు నేటి సమాజానికి మరింత అవసరమన్నారు. యువత, వేమన చెప్పిన బాటలో నడవడం అవసరమని వక్తలు కొనియాడారు. సామాజికంగా ఆర్థికంగా రాజకీయ రంగాల్లో సంఘం అభివృద్ధికి పాటు పడాలని కోరారు. గ్రామాలలో రెడ్డిక సామాజిక వర్గంతో సంఘజీవనము సాగిస్తున్న వివిధ జాతుల వారిని సన్మానించారు. పార్టీల కతీతం గా రాజకీయ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ నాటి కార్యక్రమం ఒక కీలక ఘట్టంగా జాతి పురోగతికి దోహదపడుతుందని యావత్తు సామాజిక వర్గం ఆశాభావం వ్యక్తం చేశారు. రెడ్డిక సంఘం ఆధ్వర్యంలో యోగివేమన మహర్షి విగ్రహాన్ని ప్రతిష్టించారు. సంఘం చేస్తున్న అభివృద్ధి పనులు, తదితర అంశాలపై బుక్ లెట్ విడుదల చేశారు.సంఘంలో ఉన్న రైతులు, న్యాయవాదులు, డాక్టర్‌లు, ఇంజనీర్‌లు, ఉద్యోగులు, ఇతర రంగాల్లో స్థిర పడిన వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.












Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546